ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి ఆరు రోజుల పాటు యుఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో పర్యటిస్తారు.

2. ఈ ఏడాది భారత ఎగుమతులను ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చడమే లక్షమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

3. భారత్, రష్యా దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత సహకారంతో ముందుకు వెళ్తాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

4. ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా రాయ్‌పూర్‌లో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**PM-UAE & EUROPE VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుండి ఆరు రోజుల యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో పర్యటిస్తారు. న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్, ఐదు దేశాల పర్యటనలో భాగంగా ముందుగా రేపు యూఏఈ చేరుకుంటారని, ఆ దేశ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో సమావేశమవుతారని తెలిపారు.

**బైట్ ... సిబి జార్జ్**

పర్యటనలో రెండో దశలో భాగంగా, ప్రధానమంత్రి అదే రోజు నెదర్లాండ్స్ చేరుకుంటారు. 2017 పర్యటన తర్వాత ప్రధాని నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ పర్యటనలో భాగంగా మోదీ కింగ్ విల్లెం-అలెగ్జాండర్, క్వీన్ మాక్సిమాలను కలుసుకుంటారని ప్రధానమంత్రి రాబ్ జెటెన్‌తో చర్చలు జరుపుతారని తెలిపారు. ఆ తర్వాత నరేంద్రమోదీ ఆదివారం స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌కు వెళ్ళి స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌సన్‌తో తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. వాణిజ్యం, గ్రీన్ ట్రాన్సిషన్, AI, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్టార్టప్‌లు, డిఫెన్స్, స్పేస్, క్లైమేట్ యాక్షన్, ప్రజా సంబంధాల రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తారు. అనంతరం, 3వ భారత్-నార్డిక్ సమ్మిట్ ద్వైపాక్షిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి సోమవారం నార్వే చేరుకుంటారు. ప్రధానమంత్రి మోదీకి ఇది తొలి నార్వే పర్యటన కాగా, 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు నార్వేలో పర్యటించడం ఇదే మొదటిసారి. మంగళవారం 3వ భారత్-నార్డిక్ సమ్మిట్ జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. పర్యటన చివరి దశలో, ప్రధానమంత్రి మంగళవారం ఇటలీలో అధికారిక పర్యటన చేపడతారు. ఈ పర్యటనలో మోదీ ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాను కలుసుకుని, ప్రధాని జార్జియా మెలోనితో చర్చలు జరుపుతారు. అలాగే, ఎఫ్ఏఓ ప్రధాన కార్యాలయాన్ని కూడా మోదీ సందర్శిస్తారు. 1945 నుండి భారత్ ఈ సంస్థలో వ్యవస్థాపక సభ్య దేశంగా ఉంది.

NSD

**REV.GOYAL-LEADS**

ఈ ఏడాది భారత ఎగుమతులను ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 7వ LEADS-2025 నివేదిక విడుదల, 4వ LEAPS-2025 అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ప్రసంగించారు. భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు ప్రపంచ వాణిజ్యంలో మూడింట రెండు వంతుల భాగాన్ని కవర్ చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. భారత ఉత్పత్తులు అంతర్జాతీయంగా పోటీ పడాలంటే లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం అత్యవసరమని, దీనిని ఒక జాతీయ మిషన్‌గా ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. ఇందుకోసం

మౌలిక సదుపాయలలో భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధికి నిరంతర పెట్టుబడులు, స్టార్టప్‌ల ఆవిష్కరణలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ప్రధాన బలాలని గోయల్ కొనియాడారు. పరిశోధన, అభివృద్ధి, తయారీ రంగాల కోసం ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని అన్నారు.

NSD

**JAISHANKAR**

భారత్, రష్యా దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత సహకారంతో ముందుకు వెళ్తాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. బ్రిక్స్ సమావేశంలో పాల్గొనేందుకు భారత్ వచ్చిన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ నేతృత్వంలోని రష్యా ప్రతినిధి బృందానికి స్వాగతం పలుకుతూ ఈ విషయాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యంలో ముఖ్యంగా ఆర్థిక, ఇంధన రంగాల్లో నిరంతర వృద్ధి కనిపిస్తోందని జైశంకర్ గుర్తు చేశారు.

బైట్ ... జైశంకర్

NSD

**JITENDRA- 5 AGREEMENTS**

పరిశోధనా రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో RDI పథకం కింద ఐదు ఒప్పందాలపై సంతకాలు చేసే కార్యక్రమంలో ప్రసంగించారు. డీప్-టెక్ ఆవిష్కరణలను వేగవంతం చేసేందుకు, పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని బలోపేతానికి ప్రభుత్వం అనుసరిస్తున్న దృక్పథానికి ఇది నిదర్శనమని అన్నారు. క్వాంటం టెక్నాలజీ, ఇంధనం, అంతరిక్షం, లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో ఈ ఒప్పందాలు జరిగాయన్నారు.

NSD

**REV. CABINET MSP**

మార్కెటింగ్ సీజన్ 2026-27 కు గాను 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు

ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ… సాగుదారులకు వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చూసేందుకు ప్రభుత్వం ఖరీఫ్ పంటల ఎంఎస్పీని పెంచిందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సుమారు 2 లక్షల 60 వేల కోట్ల రూపాయల చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. 2004-05 నుండి 2013-14 వరకు జరిగిన 4.75 లక్షల కోట్ల రూపాయల చెల్లింపులతో పోలిస్తే, 2014-15 నుండి 2025-26 కాలంలో 14 ఖరీఫ్ పంటలు పండించే రైతులకు చెల్లించిన MSP మొత్తం 18.99 లక్షల కోట్ల రూపాయలని వైష్ణవ్ వివరించారు.

**బైట్ … అశ్విని వైష్ణవ్**

అలాగే, 37 వేల 500 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో సర్ఫేస్ కోల్ లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహక పథకానికి కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా కేవలం గనుల తవ్వకం నుండే ఏడాదికి 6,300 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆత్మనిర్భర్ భారత్  మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలకు ఊతమిస్తుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

NSD

## CBI DIRECTOR EXTENSION

CBI డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది. పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం - DoPT జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం, ఈనెల 24వ తేదీతో ముగియనున్న పదవీకాలాన్ని పొడిగించేందుకు కేంద్ర మంత్రివర్గ నియామక కమిటీ ఆమోదం తెలిపింది. దీంతో మరో సంవత్సరం పాటు ప్రవీణ్ సూద్ దర్యాప్తు సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు.

NSD

## UP - RAIN DEATHS

ఉత్తరప్రదేశ్‌లో గత 24 గంటల్లో కురిసిన వర్షం, తుఫాను, పిడుగుల కారణంగా 43 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

చేస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. భదోహీ జిల్లాలో అత్యధికంగా 15 మంది మరణించగా, మీర్జాపూర్‌లో 10 మంది, ఫతేపూర్‌లో 9 మంది చనిపోయారు. పిడుగులు పడటం, గోడలు కూలడం, చెట్లు విరిగి పడటం వల్ల ఈ మరణాలు సంభవించాయి.

NSD

**TN CM - NEET**

మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న నీట్ పరీక్షను నిలిపివేయాలని, దానికి బదులుగా 12వ తరగతి మార్కుల ఆధారంగానే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు రాష్ట్రాలను అనుమతించాలని తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ కేంద్రాన్ని కోరారు. ప్రశ్నపత్రాల లీకేజీ, దర్యాప్తు సీబీఐకి బదిలీ అయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, జాతీయ స్థాయి పరీక్షల్లోని లోపాలను ఎత్తిచూపారు. నీట్ వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలు, తమిళ మాధ్యమ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

NSD

**IMD**

రాగల రెండు రోజుల పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో తీవ్ర వేడి గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఈరోజు  రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రలో వడగాల్పుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. మరోవైపు, ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, మాహే, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

NSD

**IPL**

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా రాయ్‌పూర్‌లో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. రఘువంశీ 71 పరుగులు చేయగా, రింకూ సింగ్ 49 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ 60 బంతుల్లో 105 పరుగులతో సెంచరీ చేసి జట్టును గెలిపించాడు. ఈ విజయంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 16 పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్ టైటాన్స్ 16 పాయింట్లతో ఉన్న, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా బెంగళూరు మొదటి స్థానంలో నిలిచింది.

NSD

**PM-UAE & EUROPE VISIT:**

Prime Minister Narendra Modi will embark on a six-day visit to United Arab Emirates (UAE), Netherlands, Sweden, Norway, and Italy on Friday. Briefing media in New Delhi this evening, Secretary (West) in Ministry of External Affairs Sibi George informed that on the first leg of his five-nation visit, Mr Modi will reach UAE on Friday, where he will meet the President Sheikh Mohamed bin Zayed Al Nahyan. He said, the two leaders will exchange views on bilateral issues, in particular energy cooperation, as well as regional and international issues of mutual interest. **(BYTE : SIBI GEORGE)** Mr George said, for the second leg of his visit, the Prime Minister will reach Netherlands on the same day. This will be Prime Minister's second visit to the Netherlands after his previous visit in 2017. He said, during the visit, Mr Modi will call on King Willem-Alexander and Queen Máxima and hold talks with Prime Minister Rob Jetten. **(BYTE : SIBI GEORGE)** The Secretary (West) in MEA said, for the third leg of the visit, Mr Modi will travel to Gothenburg, Sweden on Sunday. Mr Modi will hold bilateral talks with his Swedish counterpart Ulf Kristersson to review the entire gamut of bilateral relations and explore new avenues of cooperation to enhance bilateral trade. as well as collaboration in green transition, AI, emerging technologies, startups, resilient supply chains,

defence, space, climate action and people-to-people ties. He said, the two Prime Ministers will also address the European Round Table for Industry, a leading pan-European business leaders forum, along with President of the European Commission Ursula von der Leyen. **(BYTE : SIBI GEORGE)** Mr George said, in the fourth leg of his visit, the Prime Minister will reach Norway on Monday for the 3rd India-Nordic Summit and bilateral engagements. This will be the first visit of Prime Minister Modi to Norway, and will mark the first Prime Ministerial visit from India to Norway in 43 years. He said, the Prime Minister will call on King Harald V and Queen Sonja and hold bilateral talks with his Norwegian counterpart Jonas Gahr Støre. Both Prime Ministers will also address the India-Norway Business and Research Summit. **(BYTE : SIBI GEORGE)**

The Secretay said, the 3rd India-Nordic Summit will take place on Tuesday. Mr Modi will be joined by the Prime Minister of Norway, Jonas Gahr Støre, Prime Minister of Denmark Mette Frederiksen, Prime Minister of Finland Petteri Orpo, Prime Minister of Iceland Kristrún Frostadóttir and Prime Minister of Sweden Ulf Kristersson for the Summit. He said, the Summit will impart a more strategic dimension to India's relationship with the Nordic countries, especially in technology and innovation, green transition and renewable energy, sustainability, blue economy, defence, space and the Arctic. **(BYTE : SIBI GEORGE)** Mr George said, in the final leg of his visit, the Prime Minister will undertake an official visit to Italy on Tuesday. He said, during the visit, Mr Modi will call on the President of Italy Sergio Mattarella and hold talks with Prime Minister Georgia Meloni. PM Modi will also visit the headquarters of the Food and Agriculture Organization FAO. India is a founding member of FAO since 1945.

**REV. CABINET**

The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved increase in Minimum Support Prices (MSP) for 14 Kharif Crops for Marketing Season 2026-27. Addressing media after the Union Cabinet meeting in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the government has increased the MSP of Kharif Crops to ensure remunerative prices to the growers for their produce. He said, for the Kharif season, the estimated payout to the farmers will be two lakh 60 thousand crore rupees.

**ASHWINI KHARIF**

Mr Vaishnaw added that the MSP amount paid to 14 Kharif crops growing famers during the period 2014-15 to 2025-26 was 18.99 Lakh Crores rupees

against the payment of 4.75 Lakh Crore rupees during the period 2004-05 to 2013-14. The Union Cabinet has approved a Scheme for Promotion of Surface Coal and Lignite Gasification Projects with a financial outlay of 37 thousand 500 crore rupees. Mr Vaishnaw said that the scheme will generate revenue of 6,300 crore rupees per year only from mining and will also support Atmanirbhar Bharat and Make in India initiative amid current geopolitical situation.

**JAISHANKAR-RUSSIA FM**

External Affairs Minister Dr S Jaishankar today said that India and Russia have expanded collaboration in science and technology, and the mobility of talents and skills has acquired greater salience in an uncertain and volatile global environment. Dr Jaishankar said this in his opening remarks welcoming the Russian delegation led by Foreign Minister Sergey Lavrov for the BRICS Foreign Ministers Meeting. He noted that in the last few years both nations have seen a steady and sustained growth in the bilateral partnership, with economic and energy dimensions becoming more pronounced. Dr Jaishankar said that India and Russia have a shared interest in strengthening multipolarity and political cooperation between the two countries is even more valuable. He said that the annual BRICS summit acts as a platform for the nations in taking forward and reviewing the special and privileged partnership, exchanging views on global developments. Dr Jaishankar further said that he looks forward to discussing these and other issues during the meeting.

**[S/B- DR S JAISHANKAR]**

**<<<>>> PRIYA/ANUPAM/2041**

**BAIG:MS NP-I 13.05.2026**

**JITENDRA- 5 AGREEMENTS**

Union Minister for Science and Technology Dr Jitendra Singh said that the government is actively promoting private sector participation in research and innovation through the Research, Development and Innovation,RDI scheme.

Addressing a ceremony for the signing of five agreements under the RDI scheme in New Delhi today, Dr Singh said that the initiative reflects the government’s out-of-the-box approach to accelerating deep-tech innovation

and strengthening industry-government collaboration. He added that the first round of agreements covers critical sectors, including quantum technology, energy, space, and life sciences.

The Minister highlighted that the government has eased several restrictions to support startups and deep-tech ventures, while also opening sectors such as space for private participation. Dr Singh further underlined India's rapid progress in quantum technology, noting that the country has already achieved half of its eight-year target for quantum-secure communication in less than four years. He said that digital outreach and AI-enabled platforms will help innovators, startups, and patent seekers better access opportunities under the RDI framework. The Minister also electronically released a fund of 50 crore rupees under the RDI scheme.

These agreements were exchanged to boost India's technological sovereignty and innovation-led growth.

**<><>ANUPAM/ARZOO/2141 HRS**

**SHUKLA MP-I 14.05.2026**

**CBI DIRECTOR EXTENSION**

Government has given one year extension to Director of Central Bureau of Investigation (CBI) Praveen Sood. According to an official order issued by the Department of Personnel and Training (DoPT), the Appointments Committee of the Cabinet gave its nod for the extension to Mr Sood as Director of the Investigation Agency beyond 24th of this month.

**CB/ANUPAM/0352**

**SHUKLA MP-I 14.05.2026**

**UP - RAIN DEATHS**

In Uttar Pradesh, rain along with dust storm and lightning have claimed 43 lives in last 24 hours. Chief Minister Yogi Adityanath has taken cognizance of the incidents and asked the officials to provide every possible help to the affected people. Our correspondent has filed this report:

**(V/C-SUSHIL TIWARI)**

***"Maximum deaths have been reported from Bhadohi district where 15 people lost their lives. More than one dozen people are injured and admitted to different hospitals. 10 people died in Mirzapur, 9 people died in Fatehpur while five people died in Badayun and 4 people died in Bareilly district. maximum deaths***

***happened due to incidents of lightening. wall collapse and trees falling on people and vehicles due to dust storm and hail storm. weather suddenly changed yesterday in many parts of state and incidents of falling of electric poles and trees have reported from different districts affecting the power supply and road traffic. Hailstorm accompanied with rain have damaged the crops badly. Chief Minister Yogi Adityanath held meeting with all the senior officials and asked them to provide compensation to the affected people in next 24 hours. SUSHIL CHANDRA TIWARI AAKASHWANI NEWS LUCKNOW."***

**CB/SUSHIL CHANDRA TIWARI, LUCKNOW, MAIL/0345**

**BAIG:MS NP-I 13.05.2026**

**TN CM - NEET**

Tamil Nadu Chief Minister Joseph Vijay has urged the Centre to discontinue NEET based admissions for medical courses and instead allow States to admit students based on Class 12 marks.

In a statement, the Chief Minister today referred to the cancelled examination following the question paper leak and also more than one such leak in six States and the case being transferred to the CBI. He also pointed out the recommendations by a high level committee of experts under Dr.K.RadhaKrishnan, former Chairman of ISRO .

The Chief Minister said, with all the proof of structural flaws in a National level exam, the introduction of NEET had severely disadvantaged the students from rural areas, Government schools, Tamil medium backgrounds and socio economically disadvantaged families.

The Chief Minister reiterated the State's long pending demand to abolish NEET and permit the States to fill all seats under the State quota in MBBS, BDS and AYUSH Courses on the basis of Class 12 marks.

**<><><>JOY/CHENNAI/MAIL/0104 HRS**

**SHUKLA MP-II 14.5.2026**

**IPL CRICKET**

In IPL cricket, Royal Challengers Bengaluru defeated Kolkata Knight Riders by six wickets in Raipur last night. Put into bat first, Kolkata Knight Riders posted 192 for four in their stipulated 20 overs, with the help of Angkrish Raghuvanshi’s 71 and Rinku Singh’s unbeaten 49. In reply, Royal Challengers Bengaluru overhauled the target, losing four wickets in 19.1 overs, riding on Virat Kohli’s unbeaten 105 off 60 balls. For Kolkata, Kartik Tyagi picked up three wickets. Kohli was named Player of the Match.

Earlier, Bengaluru won the toss and elected to field after rain and a wet outfield delayed the start of the match. With the win, Royal Challengers Bengaluru climbed to the top of the table with 16 points, level with Gujarat Titans but ahead on net run rate.

Today, Punjab Kings will face Mumbai Indians at the Himachal Pradesh Cricket Association Stadium in Dharamsala at 7:30 PM.

**CB/BAIG/CB/NET/0400**

**SANJIO** **EP-I** **13-05-2026**

**FUR REV IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heat wave to severe heat wave conditions over West Madhya Pradesh and West Rajasthan for the next two days. East Rajasthan, Gujarat and Maharashtra are expected to reel under heat wave conditions tomorrow. The Weather agency also predicted heavy to very heavy rainfall over Arunachal Pradesh, Assam and Meghalaya tomorrow. According to IMD, heavy rainfall is also likely over Andaman and Nicobar Islands, Kerala, Mahe, Nagaland, Manipur, Mizoram and Tripura, Sub Himalayan West Bengal, Sikkim, Tamil Nadu, Puducherry and Karaikal during the next three days. Places over Delhi, Punjab, Haryana, Bihar, Chhattisgarh, Chandigarh, Odisha, West Bengal and the Northeastern states are expected to experience thunderstorms and lightning tomorrow. According to the Met department, thundersquall conditions are expected during the next 2 days over Jharkhand, Coastal Karnataka, and North Interior Karnataka. IMD further said that conditions are becoming favourable for the advance of southwest monsoon over parts of south Bay of Bengal, Andaman Sea and Andaman and Nicobar Islands around Saturday. Meanwhile, the national capital experienced a light spell of rain showers accompanied by strong winds and **hailstorms** this evening.

**<><>PRIYA/RISHU/SAKLEN/2039**